Digital, tmedia.net.in
# టీ-మీడియా
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సామాజికం.. ప్రజల పక్షం...
TMEDIA 11వ వార్షికోత్సవం 2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!
సంపుటి : 155
సంచిక : 270
పేజీలు : 3
GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN
మంగళవారం, జూన్ 09, 2026

## సర్ ప్రక్రియను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**టీ మీడియా,జూన్08,సింగరేణి(కారేపల్లి):** కారేపల్లి మండలంలో ప్రత్యేక ఓటర్ల సవరణ (సర్) ప్రక్రియను జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ పి. శ్రీజ సోమవారం తనిఖీ చేశారు.గాదెపాడు గ్రామంలో జరుగుతున్న సర్ కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ పరిశీలించి,వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రత్యేక ఓటర్ల సవరణలో ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని బీఎల్‌వోలు, బీఎల్‌ఏలకు సూచించారు.సర్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఆర్ఐ జగదీశ్, జీపీఓ శ్రీనివాస్, సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి పేద కుటుంబానికి
# ఇల్లు కట్టిస్తాం..

- **మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**టీ మీడియా ,జూన్ 8 ,కూసుమంచి:** సొంతింటి కల నెరవేర్చేందుకు అర్హులైన చివరి ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ఇల్లు కట్టిస్తామని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజా సేవలు అందిస్తూ వారి అభ్యున్నతి కోసం నిరంతర కృషి చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కూసుమంచి మండలం లోని రాజుపేట గట్టుసింగారం గ్రామాలలో పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం కార్యక్రమంలో సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గృహ మంజూరి మాత్రమే కాకుండా ఎప్పటికప్పుడు ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ, త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రతి సోమవారం గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లులు చెల్లిస్తున్నామని ఆయన చెప్పారు. అనంతరం మండల కేంద్రం కూసుమంచి విద్యుత్తు సబ్ స్టేషన్ ఆవరణంలో 35 లక్షల వ్యయంతో నిర్మించిన విద్యుత్తు ఆదాయ భవనమును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, దాన్ని అధిగమించి ఎప్పుడు లేని విధంగా అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామని మంత్రి సగౌరవంగా చెప్పారు. గృహాలకు ఉచిత విద్యుత్తును అందిస్తూ ,రాష్ట్రంలోని ప్రతి పేదోడు ఇంట్లో వెలుగులు నింపేమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖ సి ఈ సురేందర్ ఎస్సీఈ శ్రీనివాస చారి డి ఈ నాగేశ్వరరావు ఏ డి ఈ వెంకట్ ఏ ఈ అలీ, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు ఎమ్మార్వో సైదయ్య ఎంపీడీవో జశ్వంత్ కుమార్, కూసుమంచి సర్పంచి కొండ కృష్ణవేణి మహిపాల్, పాలేరు సర్పంచి బానోతు నాగేశ్వరరావు , కోక్యతండ సర్పంచి హల వత్తు వీరన్న, కూసుమంచి

మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, జూకూరి గోపాల్ రావు, ఎడవెల్లి ముత్తయ్య, భారీ వీరభద్రం, హఫీజుద్దీన, వెంకటరెడ్డి,పరశురాం, కొండ మహిపాల్, వాసు, శ్రీను, నాయక్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## భావితరాలకు ఉపయోగపడేలా
# గ్రామాభివృద్ధి
### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**టీ మీడియా,జూన్ 8 , రఘునాథపాలెం:**భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను అత్యుత్తమ నాణ్యతతో అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం రఘునాథపాలెం మండలం వి.వి.పాలెం గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి రూ.97 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన పశు వైద్యశాల భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి వి.వి.పాలెం గ్రామంతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని తెలిపారు. 1982లో దివంగత ఎన్టీఆర్‌తో కలిసి తొలిసారిగా ఈ గ్రామానికి వచ్చినట్లు గుర్తు చేశారు. ఎన్టీఆర్ ప్రభుత్వ కాలంలో ఎత్తిపోతల పనులు చేపట్టామని, అనంతరం ప్రతి ప్రభుత్వ హయాంలోనూ గ్రామ అభివృద్ధికి కృషి చేసినట్లు పేర్కొన్నారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే గ్రామాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రి సూచించారు. జిల్లా పశు వైద్యశాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని ఆర్డీవోను ఆదేశించినట్లు చెప్పారు. పేదల్లో అత్యంత పేదలకు గృహ స్థలాలు అందించేందుకు అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూలి మండల ఉపకేంద్ర స్థాయి లో పశు వైద్యశాల భవనం వి.వి.పాలెంలో నిర్మించడం ఈ ప్రాంత ప్రాధాన్యతను తెలియజేస్తోందన్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పశు సంపద రైతులకు ఆర్థిక బలాన్ని అందిస్తుందని, పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ భవనం

3లో

## అమెరికా తో వ్యవసాయ వాణిజ్య ఒప్పందం

- కార్పొరేట్ సంస్థలు ప్రయోజనాలు కోసం
- **తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్**



**టీ మీడియా,జూన్ 8 ,కామేపల్లి:-** పంటల మార్పిడి కోసం ప్రత్యేక విధానం, మద్దతు ధర, మార్కెట్ మౌలిక వసతులు అవసరం అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ రాష్ట్ర రైతు కమీషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం లింగాల క్రాస్ రోడ్లో మేకల ధనలక్ష్మి హాల్ లో జూన్ 8,9 తేదీల్లో రెండు రోజుల జరిగే తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా శిక్షణా తరగతులు ప్రారంభ సభ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ప్రారంభ సభ లో తీగల సాగర్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం అమెరికా తో కుదిరించుకున్న వ్యవసాయ వాణిజ్య ఒప్పందం లో భాగంగా పత్తి దిగుమతి సుంకం జీరో కి తీసుకువచ్చి నలబై లక్షల బెల్ పత్తి దిగుమతి కి అవకాశాలు ఇచ్చింది అన్నారు. పత్తి తోపాటు మొక్కజొన్న, పాలు దిగుమతి కి అవకాశాలు ఇస్తున్నారు అని ఇది భారత రైతులను మరింత దెబ్బ తీస్తుంది అన్నారు . పత్తి, వరి పంట లకు ప్రత్యామ్నాయ పంటల సాగు కు రైతులు ముందుకు రావాలంటే ఇతర పంటలకు కనీస మద్దతు ధర మార్కెట్ మౌలిక వసతులు కల్పించాలి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కి ఇతర, దేశాలు,రాష్ట్రాల నుంచి కూరగాయలు, పండ్లు, వంట నూనెలు దిగుమతి జరుగుతుంది అని మన అవసరాలకు అనుగుణంగా పంటల సాగు చేయాలంటే పంటల ఉత్పత్తులకు బోనస్ ఇవ్వాలని అన్నారు.కేరళలో వ్యవసాయ విధానం రైతులకు మద్దతు గా ఉందని 16 రకాల కూరగాయలు పండ్లు కు గ్రామ పంచాయితీలు కనీస ధర ప్రకటించి కొనుగోలు చేయడం జరుగుతుంది అని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం లో కోతులు సమస్య మూలం గా కొని రకాల పంటలు

3లో



## ఫ్లెక్సీలో ఫోటోలు లేవని కమిషనర్ పై ఆగ్రహం

**బిఆర్ఎస్ నాయకులు**

**టీ మీడియా, జూన్ 8, రామకృష్ణాపూర్:**క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో సోమవారం ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమంలో భాగంలో వార్డు సభలు జరుగుతున్న సందర్భంలో ఫ్లెక్సీలో చైర్ పర్సన్స్ గోడిసెల సంధ్యారాణి ఫోటో ఉద్దేశపూర్వకంగా వెయ్యకుండా ఒక్క దళిత మహిళను అవమానించిన క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్, అధికారులపై బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఇదంతా మంత్రి వివేక్ వెంకటస్వామి,మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కనుసంధానంలో జరుగుతుంది అని అన్నారు..ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కాకుండా మేము అన్ని విధాలుగా పని చేస్తుంటే అధికారులు మాత్రం మాకు సహకరించకుండా పాలకవర్గాన్ని ఇబ్బంది పెట్టడంచాలాదారుణంఅనిచెప్పడంజరిగింది.ఈవార్డుసభలోబిఆర్ఎస్సీనియర్నాయకులు,కౌన్సిలర్స్,వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఏజెన్సీ ప్రజల ఆశాకిరణం

**-బిఎస్ఎన్ఎల్ ఇంజనీర్ కాశీ**

**టీ.మీడియా,జూన్8,చింతూరు:**ఏజెన్సీ ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్ సమస్యలు ఎదురైన ప్రతిసారి ముందుగా గుర్తొచ్చే పేరు కాశీ. ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందిస్తూ, పగలు రాత్రి తేడా లేకుండా నెట్‌వర్క్ సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు.అతను సేవలు మెచ్చి సిటిజెన్లు భేష్ అంటున్నారు.వర్షం, ఎండ, అడవి ప్రాంతాలు, కొండలు -- ఎన్ని ఇబ్బందులు వచ్చినా వెనుకడుగు వేయకుండా సిగ్నల్ పునరుద్ధరణ కోసం కష్టపడుతున్నారు. ప్రజలు ప్రశాంతంగా మాట్లాడుకోగలగడం, ఇంటర్నెట్ వినియోగించగలగడం వెనుక ఆయన కృషి ఎంతో ఉంది.అయితే కాశీ లాంటి ఫీల్డ్ సిబ్బంది ఎంత కష్టపడుతున్నప్పటికీ, వారికి పై అధికారుల నుండి మరింత సాంకేతిక, పరిపాలనా సహకారం మెరుగ్గా ఉన్నప్పటికీ, మరికొంత లభిస్తే బిఎస్ఎన్ఎల్ సేవలు ఏజెన్సీలో ఇంకా మెరుగ్గా అందే అవకాశం ఉందని వినియోగదారుల అభిప్రాయం. ఫీల్డ్‌లో చెమటోడ్చే ఉద్యోగుల కష్టానికి తగిన ప్రోత్సాహం, అవసరమైన వనరులు, వేగవంతమైన నిర్ణయాలు అందితే నెట్‌వర్క్ సమస్యలు మరింత త్వరగా పరిష్కారమవుతాయనడంలో సందేహం లేదు..కిందిస్థాయిలో కాశీ లాంటి యోధులు శ్రమకు తోడు , పైస్థాయిలో మరింత మద్దతు లభిస్తే ఏజెన్సీలో బిఎస్ఎన్ఎల్ సేవలు కొత్త ప్రమాణాలు సృష్టిస్తాయని వినియోగదారుల భావన.ఏజెన్సీ ప్రజల తరఫున, ఇలాంటి నిబద్ధత కలిగిన సిబ్బంది బిఎస్ఎన్ఎల్ సంస్థకు నిజమైన కాశీ సేవలు అందించడం గొప్ప విశేషం.

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి.

**సిపిఎం జిల్లా కార్యదర్శి -నున్నా నాగేశ్వరరావు**



**టీ మీడియా,జూన్ 8 ,ఖమ్మం:** సామాన్యులు గృహ అవసరాల కోసం వినియోగించే గ్యాస్ సిలిండర్‌పై 29 రూ.లు పెంచటాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. కొంతకాలం క్రితమే ఒకేసారి 60 రూ.లు పెంచిన నరేంద్ర మోడీ ప్రభుత్వం మళ్ళీ 29 రూ.లు పెంచిన సామాన్యులపై పెనుభారం మోపిందన్నారు. అంతర్జాతీయంగా పెరగకపోయినా యుద్ధం సాకుతో మొత్తం 89 రూ.లు ఒక సిలిండర్‌పై పెంచటం గ్యాస్ కంపెనీలకు దోచి పెట్టటానికే అన్నారు. వెంటనే 89 రూ.ల పెంపును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసే వరకు ధరలు పెంచబోమని ప్రజల్ని నమ్మించిన బిజెపి ప్రభుత్వం ఎన్నికలు ముగిసిన వెంటనే నాలుగుసార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచిందని, తాజాగా గ్యాస్ ధరలు పెంచిందని కొద్ది రోజుల్లోనే వంట గ్యాస్‌పై 25 రూ.లు పెంచే ప్రయత్నం చేస్తుందన్నారు. వాణిజ్య సిలిండర్‌పై ఈ కాలంలోనే 1300 రూ.లు పెంచి మొత్తం 3000 రూ.లు దాటిందని, ఫలితంగా అన్ని ఆహార పదార్థాల ధరలు, గ్యాస్ పెట్రో ఆధారిత రవాణా యితర ధరలు ఆకాశానికి అంటుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్లకు లాభాలు కురిపిస్తూ, సామాన్యులకు కడగండ్లు కలిగిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి నిరసనల సెగ తగిలిస్తామని హెచ్చరించారు.

# ఐటిడిఏ రోడ్డు ను ఆక్రమించి ఫెన్సింగ్

- రహదారి ని కాపాడాలని విజ్ఞప్తి



**టీ మీడియా ,జూన్ 8,కామేపల్లి :**రహదారులను కాపాడాల్సిన అధికారులు నిద్రమత్తులో జోగుతున్నారు. తమ గ్రామాల కు చెందిన ప్రధాన రహదారి ని భూస్వామి ఆక్రమించుకొని రోడ్డుపైన ఫెన్సింగ్ వేశారని ప్రజలు అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోతుంది. భూస్వామి ఇచ్చే అమ్మ అమ్మమ్యాలకు ఆశపడి ఆ భూస్వామికి సపోర్ట్ చేయడంతో ఆ భూస్వామి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. వివరాలు ఇలా ఉన్నాయి. పండితాపురం నుండి గోవింద్రాల. వయా రాయిగూడెం,వరకు సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో బీటీ రహదారిని ఐటిడిఏ నిధులతో ఆ శాఖ ఇంజనీరింగ్ అధికారులు రోడ్డు నిర్మాణం చేపట్టారు. అప్పటి ఎమ్మెల్యే హరిప్రియ ఆ నిర్మాణాన్ని ది 27-72019 వ తేదీన ప్రారంభించారు.ఇంతవరకు అంతా బాగానే ఉంది. కానీ ఆ అంతకుముందు గోవింద్రాల గ్రామానికి చెందిన భూస్వామి ఈ ప్రధాన రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. తన భూమికి రోడ్డు అడ్డుగా ఉందని భావించిన ఆయన తన హద్దులు చెరిపేసి రోడ్డు ను ఆక్రమించి ఫెన్సింగ్ నిర్మించారు. దీంతో ఫెన్సింగ్ వల్ల ప్రధాన రహదారి ఇరుకుగా మారి ఈ మూడు గ్రామాల ప్రజల రాకపోకలకు అడ్డుగా మారింది. అసలే వ్యవసాయ సీజన్ ప్రారంభం కానుండటంతో రైతులు, ప్రజలు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్న ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన కనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఇక్కడ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే ఆందోళన చేయడానికి సిద్ధమవుతామని ఇక్కడ ప్రజలు హెచ్చరిస్తున్నారు. దీనిపై ఐటిడిఏ ఏఈ మహేందర్ ను వివరణ కోరగా రహదారి తమ పరిధిలో లేదని తహసిల్దార్ కు ప్రజలు ఫిర్యాదు చేయాలని లేదాపై అధికారులకు చెప్పాలని అన్నారు.



## ప్రైవేటు నుండి ప్రభుత్వ పాఠశాలలోకి విద్యార్థులు..

**టీ.మీడియా,జూన్8,చింతూరు:**చింతూరు మండలంలో నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు చేరికలు (స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్) లో భాగంగా చట్టి, ఎర్రంపేట గ్రామంలో నిర్వహించిన( ఎన్రోల్మెంట్ డ్రైవ్) లో చట్టి గ్రామంలో ముగ్గురు విద్యార్థులను ప్రైవేటు పాఠశాలల నుండి ఎంపీపీ ఎస్ చట్టి పాఠశాలలో చేర్పించారు., అదేవిధంగా ఎంపీపీ ఎస్ ఎర్రంపేట పాఠశాలలో ఒక విద్యార్థినిని చేర్పించారు., గ్రామ సచివాలయం ఇచ్చిన 5 ప్లస్ విద్యార్థులు సంఖ్య 618 కాగా ఇప్పటికీ చింతూరు మండలంలో ఒకటవ తరగతిలో 635 మంది విద్యార్థులను చేర్పించడం జరిగింది, ఇందులో 571 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరగా కేవలం 64 మంది విద్యార్థులు మాత్రమే ప్రైవేటు పాఠశాలలలో చేరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలను (ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచితంగా మూడు జతల యూనిఫామ్, బూట్లు, బెల్ట్ లు, మధ్యాహ్న భోజన పథకం, ఉచితంగా నోట్ బుక్స్ , తల్లికి వందనం, ఉచిత విద్య , డిజిటల్ విద్య, నిక్షణాతులైన ఉపాధ్యాయులచే కృత్యాధార బోధన) ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు వివరించి వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విధంగా చేయడం జరిగింది.ఈ స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో చింతూరు మండల విద్యాశాఖ అధికారి జి వెంకటేశ్వర్లు, ఎంపీపీ ఎస్ చట్టి ప్రధానోపాధ్యాయులు బి. ముత్తయ్య, ఎంపీపీ ఎస్ ఎర్రంపేట ప్రధానోపాధ్యాయులు పి.కిష్టయ్య, చట్టి ఉపాధ్యాయులు కె.తులసమ్మ, క్లస్టర్ సిఆర్పి ఎం రవి, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ పి శ్రీరాములు, చట్టి గ్రామస్తులు సయ్యద్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం

**అందజేసిన బిర్టీ యు అధ్యక్షులు పాషా**



**టీ మీడియా జూన్ 8,ఖమ్మం** :భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆటో కార్మిక విభాగం తరపున పెరిగిన డీజిల్ ధరలు మరియు గ్యాస్ ధరలు తగ్గించడంతోపాటు ఓలో ఉబర్ రాపిడోలను రద్దు చేస్తూ ఒక జీవో తీసుకురావాలి ఎందుకంటే ఇప్పటికే ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఫ్రీ బస్సు వల్ల ఆటో డ్రైవర్ల బతుకు అగమ్య గోచరంగా మారింది ఆర్థిక ఇబ్బందులతో ఆత్మగౌరాన్ని చంపుకు లేక ఇప్పటివరకు 200 మంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకుని చనిపోయారు కొంతమంది ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో అడ్డా కూలీలుగా మారి జీవనం గడుపుతున్నారు ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల 50 వేల మంది ఏ పని చేయలేక దిక్క తోచని పరిస్థితిలో బిక్కు బిక్కుమంటు రోజుకు 300 రూపాయల సంపాదన లేకుండా బతుకు బారంగా బతుకుతున్నారు కాబట్టి ఇప్పటికైనా 2023 ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన విధంగా మా ప్రధానమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ప్రతిపక్ష హోదాలో ఆటో కార్మికుల ఆత్మహత్యలు ఆత్మఘోషను మీ గలం ద్వారా పార్లమెంటులో వినిపించాలని మా యొక్క ప్రార్థన. స్వామి షేక్ మహమ్మద్ ప్రవీణ్ సక్రూ బాలు అనీల్ రవి పండు తదితర ఆటో యూనియన్ నాయకులు పాల్గొనారు.



## ఉపాధి లేక పెరుగుతున్న వలసలు

- కార్మికుల సమస్యల పరిష్కారానికి మహాసభల్లో ప్రణాళిక
- ఈనెల 10న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభ

**టీ మీడియా,జూన్08,సింగరేణి(కారేపల్లి):**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఉపాధి కల్పించడంలో విఫలమవడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలసలు పెరుగుతున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస) జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, తాళ్లపల్లి కృష్ణ పేర్కొన్నారు.సోమవారం కారేపల్లిలో నిర్వహించిన వ్యకాస మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు.జిల్లాలోని దళిత, గిరిజన, గిరిజనేతర పేదలు అధికంగా వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారని, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పుల కారణంగా పనులు దొరకక చాలామంది పట్టణాలకు వలస వెళ్లి అడ్డా కూలీలుగా మారుతున్నారని తెలిపారు.ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచి, వీబీజీ-రామ్‌జీ బిల్లు పేరుతో కొలతల విధానం, రోజుకు రెండు సార్లు ఫోటోలు తీసే విధానాన్ని తీసుకువచ్చారని విమర్శించారు.బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించడం ద్వారా పేదలకు ఉపాధి అవకాశాలు దూరమవుతున్నాయని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన ఇళ్లు, ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, పెన్షన్ల పెంపు వంటి హామీలు అమలుకు నోచుకోకుండా వాగ్దానాలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. వ్యవసాయ కార్మికులకు పని గ్యారంటీ, భద్రత కల్పించే ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ ఈ నెల 10న ముదిగొండ మండలం వెంకటాపురంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభలో వ్యవసాయ కార్మికుల సమస్యలు, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ పోరాటాల కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు.మహాసభ సందర్భంగా నిర్వహించే ప్రదర్శనకు అధిక సంఖ్యలో కూలీలు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వ్యకాస మండల అధ్యక్షుడు కేసగాని ఉపేందర్, కార్యదర్శి యనమనగండ్ల రవి, నాయకులు పాసిన్ని నాగేశ్వరరావు, అన్నారపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## దరిపల్లి కళాశాలలో 'బి' సర్టిఫికెట్ల ప్రదానం

**• వరుణ్ త్రిలోక్కి జేయూఓ ర్యాంక్**

**టి మీడియా , జాన్ 8,ఖమ్మం రూరల్**

ఖమ్మం జిల్లాలోని దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్ । ఇంజనీరింగ్ । యం.బి.ఎ) (డేర్ కాలేజ్) లో ఎన్సీసీ విద్యార్థులకు 'బి' సర్టిఫికెట్ల ప్రదానోత్సవం మరియు వరుణ్ త్రిలోక్ విద్యార్థికి జూనియర్ అండర్ ఆఫీసర్ ర్యాంక్ ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఎన్సీసీ శిక్షణను 2024-25 , 2025-26 లలో జాయిన్ అయి విజయవంతంగా పూర్తి చేసిన జూనియర్ మరియు సీనియర్ విద్యార్థిని విద్యార్థులు శ్రీరంగం వరుణ్ త్రిలోక్ (డిప్లొమా మైనింగ్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్), దేవనూరి సుమంత్(డిప్లొమా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్), జూలూరి సౌమ్య (డిప్లొమా కంప్యూటర్స్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్), పెద్దోజు స్పందన (డిప్లొమా కంప్యూటర్స్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్), షేక్ హీనా హర్షద్ (డిప్లొమా సివిల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్) మరియు దాసరి రమ్య (డిప్లొమా సివిల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్) లకు 'బి' సర్టిఫికెట్లను అందజేయగా, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ మరియు ప్రతిభ కనబరిచిన శ్రీరంగం వరుణ్ త్రిలోక్ ఫైనల్ ఇయర్ మైనింగ్ విద్యార్థికి జూనియర్ అండర్ ఆఫీసర్ ర్యాంక్ను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి దరిపల్లి విద్యా సంస్థల అధినేత మరియు కళాశాల ప్రిన్సిపల్ డా॥ దరిపల్లి కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఎన్సీసీ విద్యార్థుల్లో దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, సేవాభావం మరియు క్రమశిక్షణను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్టిఫికెట్లు పొందిన విద్యార్థిని విద్యార్థులను మరియు జేఎయూఓ ర్యాంక్ పొందిన విద్యార్థి ని కళాశాల యాజమాన్యం అభినందించి వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించింది.ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి కేర్ టేకర్ ఆఫీసర్ మహేశ్వరం చిరంజీవి, ఇతర అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భావితరాలకు ఉపయోగపడేలా

పూర్తి స్థాయిలో ఉపయోగపడుతుందని తెలిపారు.జిల్లా పశు వైద్యశాలకు పరిసర ఐదు, ఆరు జిల్లాల్లో మంచి గుర్తింపు ఉందని, కొన్ని మరమ్మతుల కోసం ప్రతిపాదనలు అవసరమని తెలిపారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు భూమి వినియోగం సమర్థవంతంగా ఉండాలని సూచించారు. పాఠశాలల కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ స్థలాల్లో లేదా వినియోగంలో లేని ప్రభుత్వ భవనాలను మరమ్మతులు చేసి ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్, వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, తహసీల్దార్ శ్వేత, సర్పంచ్ కాపా ఆదినారాయణ, ఉప సర్పంచ్ గుగులోతు ప్రవీణ్ నాయక్, ఆత్మ చైర్మన్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా తో వ్యవసాయ వాణిజ్య ఒప్పందం

సాగు చేయలేని పరిస్థితి నెలకొంది అని అన్నారు. ఈ శిక్షణా తరగతులు ప్రారంభ సంధర్భంగా రైతు సంఘం జెండా సీనీయర్ నాయకులు ఇంజం నాగభూషణం ఆవిష్కరించారు.కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు శీలం పకీరమ్మ, వాసిరెడ్డి ప్రసాద్, ఎస్ కె మీరా, గోడవర్తి నాగేశ్వరరావు సహాయ కార్యదర్శులు , బిక్కసాని గంగాధర్, దీవీల వీరయ్య రావుల రాజబాబు, రైతు సంఘం జిల్లా నాయకులు అంబటి శ్రీనివాస్ రెడ్డి,సిఐటియు జిల్లా నాయకులు బాదావత్ శ్రీనివాసరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు రాయల సత్యనారాయణ, కార్యదర్శి సకినాల శ్రీనివాసరావు, ఉపేందర్, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యాచరణ ముగింపు

**• పాల్గొన్న ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్**



**టీ మీడియా,జూన్08,సింగరేణి(కారేపల్లి):** కారేపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యాచరణ సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా ముగింపు సభను గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యమన్నారు. గ్రామాల్లో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, ప్లాస్టిక్ వ్యర్థాల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. రాబోయే వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ పంటల అవశేషాలను కాల్చరాదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) మాట్లాడుతూ ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామ పరిశుభ్రత, కోతుల నియంత్రణ, విద్యుత్ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.సింగరేణి సంస్థ నిర్మించిన ఫంక్షన్ హాల్ను గ్రామపంచాయతీకి కేటాయించాలని ఎంపీడీవోను కోరినట్లు చెప్పారు. గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను విద్యుత్ శాఖ ఏఈ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.అలాగే గ్రామంలో కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలని, రైల్వే డంపింగ్ లైన్ నిర్మాణంతో ఇళ్లు కోల్పోయిన పేదలకు ఇందిరమ్మ గృహ పథకంలో ప్రాధాన్యత కల్పించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఐకేపీ అధికారి పి. వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఏఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్, వ్యవసాయ అధికారి భట్టు అశోక్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నెహ్రూ, సిపిఎం పార్టీ నాయకులు కొండబోయిన నాగేశ్వరావు, కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లక్షల సంపాదన ఎర..

# యువత జేబులకు చిల్లు..?

## ఆన్‌లైన్ మోసాలపై ఉక్కుపాదం ఎప్పుడూ..?



**-ఓకే సాయి వ్యవహారంపై బాధితులు**

**టీ మీడియా,జూన్08,సింగరేణి(కారేపల్లి):**సోషల్ మీడియా వేదికలను అడ్డాగా చేసుకుని నిరుద్యోగ యువత ఆశలను పెట్టుబడిగా మార్చుకుని వేలాది రూపాయలు వసూలు చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న సూర్యతండకు చెందిన యూట్యూబర్ ఓకే సాయి అలియాస్ బానోత్ సాయినాథ్ వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.... సోమవారం ఓకే సాయి చేతిలో మోసపోయిన బాధితులు ఓకే సాయి ఇంటి ముందు నిరసన తెలిపారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఇప్పటికే పలువురు బాధితుల ఫిర్యాదుల మేరకు కారేపల్లి పోలీస్ స్టేషన్లో కేసులు నమోదైనా,బాధితులకు న్యాయం ఎప్పుడు జరుగుతుందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.బాధితుల కథనం ప్రకారం,"పెట్టుబడి లేకుండా ఆదాయం", "ఇంట్లో కూర్చునే లక్షల సంపాదన", "ట్రాప్ షిప్పింగ్‌తో జీవితమే మారిపోతుంది"వంటి ఆకర్షణీయమైన మాటలతో యువతను ఆకట్టుకుని కోర్సులు, శిక్షణ కార్యక్రమాల పేరుతో భారీ మొత్తాలు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.అయితే డబ్బులు చెల్లించిన తర్వాత ఆశించిన ఫలితాలు రాకపోవడంతో పలువురు ఆర్థికంగా నష్టపోయామని బాధితులు వాపోతున్నారు.ముఖ్యంగా ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువకులు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు తమ కష్టార్జిత డబ్బును కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు. సోషల్ మీడియాలో గత రెండేళ్లుగా వస్తున్న ఆరోపణలు, తాజాగా నమోదైన కేసులు,బాధితుల వాంగ్మూలాలను పరిగణనలోకి తీసుకుంటే ఈ వ్యవహారాన్ని కేవలం సాధారణ ఫిర్యాదుగా కాకుండా లోతుగా విచారించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.కేవలం కేసు నమోదు చేసి ఫైళ్లకే పరిమితం చేయకుండా,రాష్ట్రవ్యాప్తంగా బాధితుల వివరాలను సేకరించి ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ చేపట్టాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.అవసరమైతే సైబర్ క్రైమ్,ఆర్థిక నేరాల



విభాగం,ఆదాయపు పన్ను శాఖలు కూడా రంగంలోకి దిగి ఆర్థిక లావాదేవీలను పరిశీలించాలని కోరుతున్నారు.సోషల్ మీడియాలో కోట్ల రూపాయల వ్యాపారాలు చేస్తున్నట్లు ప్రచారం చేసుకునే వ్యక్తుల ఆదాయ వనరులు,ప్రజల నుంచి సేకరించిన నిధుల వినియోగం,బ్యాంకు లావాదేవీలపై సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.నిరుద్యోగ యువత కలలను ఆసరాగా చేసుకుని ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి."ఆన్‌లైన్‌లో రంగురంగుల మాటలు చెప్పి డబ్బులు దోచుకునే వారిపై ఉక్కుపాదం మోపకపోతే మరిన్ని కుటుంబాలు నష్టపోయే ప్రమాదం ఉంది" అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం నమోదైన కేసులపై పోలీసులు పారదర్శకంగా,వేగంగా దర్యాప్తు చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రత్యామ్నాయ సాగు, సేంద్రీయ వ్యవసాయం

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**టి మీడియా , జాన్ 8, కూసుమంచి:**ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలనీ, వర్షాకాలంలో ప్రభలే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మొక్కలు నాటడం, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వాతావరణ సమతుల్యత ను కాపాడాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.సోమవారం పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం ఈశ్వరమాధారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై సమగ్ర వివరాలు తెలియజేసి, ప్రజలు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి గ్రామస్థులకు ఎస్.ఐ.ఆర్ పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, బీ.ఎల్.వో లు కొత్త ఓటర్ల ను నమోదు చేస్తారని, గతంలో గ్రామాల్లో నివాసం ఉండి, ఇప్పుడు వేరే ఊర్లకు వెళ్లిన వారు,మరణించిన ఓటర్లను తొలగించడం జరుగుతుందన్నారు. వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, రోజు మురుగు కాల్వలను శుభ్రం చేయించాలని, సీజనల్ వ్యాధులు, జ్వరాలు, డెంగీ, మలేరియా ప్రభల కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, మండల స్పెషల్ ఆఫీసర్ సునీల్ రెడ్డి, తహసీల్దారు సైదులు పాల్గొన్నారు.

